ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 25.02.2025 సమయం07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఐదు రోజుల పాటు మూడు రాష్ట్రాల లో పర్యటిస్తారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం 10:30 గంటలకు గౌహతిలో అడ్వాంటేజ్ అస్సాం 2.0 పెట్టుబడి, మౌలిక సదుపాయాల సదస్సును ప్రారంభిస్తారు.
3. మానవ హక్కులను ప్రపంచ స్థాయిలో ప్రోత్సహించేం దుకు, కాపాడేందుకు భారతదేశం ఎల్లప్పుడూ చురుకైన పాత్ర పోషిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.
4. ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా రేపు మహా శివరాత్రి సందర్భంగా అధికారికంగా ముగుస్తుంది.

**MORN. PREZ-THREE STATE VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఐదు రోజుల పాటు మూడు రాష్ట్రాలలో పర్యటిస్తారు. మార్చి 1 వరకు జరిగే ఈ పర్యటనలో రాష్ట్రపతి బీహార్ , మధ్యప్రదేశ్, గుజరాత్‌ల లో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. మొదటి రోజు పర్యటనలో రాష్ట్రపతి పాట్నా మెడికల్ కాలేజీ శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతారు. రెండవ రోజు, మధ్యప్రదేశ్‌లో బాగేశ్వర్ జన్ సేవా సమితి నిర్వహించే సామూహిక వివాహ వేడుకకు హాజరవుతారు. అదే రోజు , గుజరాత్‌లోని కెవాడియాలోని ఐక్యతా విగ్రహం వద్ద నివాళులు అర్పించి , నర్మదా హారతికి హాజరవుతారు. ఫిబ్రవరి 27న, రాష్ట్రపతి కెవాడియాలోని ఏక్తా నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని సందర్శించి , అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ 44వ స్నాతకోత్సవానికి హాజరవుతారు.

ఆ మరుసటి రోజు, ఆమె గాంధీనగర్‌లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ విశ్వవిద్యాలయం 3వ స్నాతకోత్సవానికి హాజరవుతారు. అదే రోజు, రాష్ట్రపతి భుజ్‌లోని స్మృతివన్ భూకంప స్మారక చిహ్నాన్ని సందర్శిస్తారు. మార్చి 1న, రాష్ట్రపతి యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ధోలావీరాను సందర్శిస్తారు.

NSD

**PM ASSAM 2.0 SUMMIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం 10:30 గంటలకు గౌహతిలో అడ్వాంటేజ్ అస్సాం 2.0 పెట్టుబడి, మౌలిక సదుపాయాల సదస్సును ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పారిశ్రామిక పరిణామం, ప్రపంచ వాణిజ్య భాగస్వామ్యాలు, అస్సాంలోని శక్తివంతమైన MSME రంగంపై దృష్టి సారి స్తారు. 240 మందికి పైగా ప్రదర్శనకారులు పాల్గొంటారు. అస్సాం గవర్నర్ ఎల్‌పి ఆచార్య, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్, కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 61 మంది దౌత్యవేత్తలు, అనేక దేశాల నుండి వ్యాపార ప్రతినిధులు, పరిశ్రమ నిపుణులు ఈ సదస్సుకు హాజరవుతారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా ఈరోజు అడ్వాంటేజ్ అస్సాం 2.0 సదస్సుకు మధ్యాహ్నం నుంచి హాజరవుతారు.

**NSD**

**PM-ASSAM**

తమ ప్రభుత్వ కృషి ద్వారా ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిన్న సాయంత్రం అస్సాంలోని గువాహటిలో జరిగిన ఝుమోయిర్ బినందిని కార్యక్రమంలో మాట్లాడుతూ ... రాష్ట్రంలో తేయాకు పరిశ్రమ, ఆ పరిశ్రమ కార్మికుల వృద్ధి వల్ల అస్సాం మొత్తం అభివృద్ధి చెందిందని, ఇది ఈశాన్య ప్రాంతాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాన మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

**సౌండ్ బైట్**

తాను స్వయంగా ఈశాన్య సంస్కృతికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారానని అన్నారు.
టీ తోట కార్మికుల మెరుగైన ఆరోగ్యం కోసం అస్సాం ప్రభుత్వం 350 కి పైగా ఆయుష్మాన్ కేంద్రాలను ప్రారంభించిందని తెలిపారు.

**సౌండ్ బైట్**

ఈ కార్యక్రమంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ , విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, దాదాపు 60 దేశాల మిషన్ల అధిపతులు, ఇతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 8,000 మంది నృత్యకారులు, డ్రమ్మర్లు ఝుమోయిర్ నృత్య ప్రదర్శన ఇచ్చారు. అస్సాం టీ పరిశ్రమ 200 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఇందిరా గాంధీ అథ్లెటిక్ స్టేడియంలో నిర్వహించింది.
NSD

## IIT MANDI - RAJNATH SINGH

కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రక్షణ రంగంలో కొత్త పరిశోధనలు జరపాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. హిమాచల్ ప్రదేశ్‌లోని IIT మండి 16వ వ్యవస్థాపక దినోత్సవం లో మంత్రి మాట్లాడుతూ... ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రక్షణ రంగంలో కృత్రిమ మేధ ఆధారిత పురోగతి అవసరమని చెప్పారు.

**S/B SINGH**

**NSD**

## MP GIS - AMIT SHAH

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో రెండు రోజుల ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు ఈరోజుతో ముగుస్తుంది. ముగింపు కార్యక్రమం లో కేంద్ర హోం , సహకార మంత్రి అమిత్ షా , కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ , మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ లు హాజరవుతారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ మధ్యప్రదేశ్

సమీకృత పట్టణ నిర్మాణ విధానం, జనాభా వికేంద్రీకరణ, మధ్యప్రదేశ్ గృహ నిర్మాణ పునర్ అభివృద్ధి విధానం పై చర్చిస్తారు. ఈ సదస్సులో మొదటి రోజున 22 లక్షల 50 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి.

NSD

**EAM- UNHRC**

మానవ హక్కులను ప్రపంచ స్థాయిలో ప్రోత్సహించేందుకు, కాపాడేందుకు భారతదేశం ఎల్లప్పుడూ చురుకైన పాత్ర పోషిస్తుందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి 58వ సమావేశంలో, దృశ్య మాధ్యమం ద్వారా డాక్టర్ జైశంకర్ ప్రసంగిస్తూ ... భారతదేశం ఇతర భావసారుప్య దేశాలతో కలిసి మానవ వనరులు, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడా నికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారతదేశం దృఢ సంకల్పంతో పని చేస్తోందన్నారు. భారతదేశం ఎన్నడూ ఉగ్రవాదాన్ని సహించలేదని, సమర్థించలేదని స్పష్టం చేశారు. సమకాలీన ప్రపంచ వాస్తవాలను ప్రతిబింబించే బహుపాక్షిక వ్యవస్థ అవసరం ఈనాడు ఎంతో ఉందని డాక్టర్ జైశంకర్ స్పష్టం చేశారు.

**NSD**

**MANDAVIYA-ILO DG MEET**

న్యూఢిల్లీలో నిన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) డైరెక్టర్ జనరల్ గిల్బర్ట్ ఎఫ్. హౌంగ్బోతో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ చర్చ ల్లో ఆయన మాట్లాడుతూ... స్థిరమైన, సమ్మిళిత సమాజాల కోసం బాధ్యతాయుతమైన వ్యాపార పద్ధతులను అమలు చేయాలని అన్నారు. 2047 నాటికి విక్షిత్ భారత్ సాధించాలన్న ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా , సామాజిక న్యాయం నాణ్యమైన ఉపాధి, నైపుణ్యాల అభివృద్ధి, సామాజిక రక్షణకు దేశం కట్టుబడి వుదంని డాక్టర్ మాండవీయ చెప్పారు. కాగా, గిల్బర్ట్ ఎఫ్. హౌంగ్బో మాట్లాడుతూ... సామాజిక

భద్రతరంగంలో భారతదేశం సాధించిన పురోగతిని ప్రశంసించారు , ILO ప్రపంచ సామాజిక భద్రతా నివేదిక ( WSPR) 2024-26 ప్రకారం, భారతదేశంలో 24.4 శాతం ఉన్న సామాజిక భద్రతా ఇప్పుడు 48.8 శాతానికి పెరిగిందని ఆయన తెలిపారు. ఉపాధి అవకాశాలు , సామాజిక భద్రతా విస్తరణను పెంచడానికి e-Shram, నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్స్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించుకోవడంలో భారతదేశం చేస్తున్న ప్రయత్నాలను హౌంగ్బో ప్రశంసించారు.

NSD

**MAHA KUMBH**

ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా రేపు మహా శివరాత్రి సందర్భంగా అధికారికంగా ముగుస్తుంది. ఈ సందర్భం గా విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. భక్తుల భద్రత కోసం పాలనా యంత్రాంగం పలు చర్యలు తీసుకుం ది. భక్తుల భద్రత , సౌకర్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రయాగ్‌రాజ్ జిల్లా మేజిస్ట్రేట్ రవీంద్ర కుమార్ మందాద్ తెలిపారు. స్నాన ఘాట్‌లు , ఆలయ ప్రాంగణాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు . పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారని ఆయన చెప్పారు.

**NSD**

**GERMANY-NEW GOVERNMENT**

జర్మనీ జాతీయ ఎన్నికల్లో సంప్రదాయవాద క్రిస్టియన్ డెమొక్రాట్లు విజయం సాధించారు. దీంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉంది. CDU పార్టీ నాయకుడు ఫ్రెడరిక్ మెర్జ్ జర్మనీ తదుపరి ఛాన్సలర్ అ వనున్నారు. తన కూటమి సోషల్ డెమొక్రాట్లతో సంకీర్ణ ప్రభుత్వా న్ని ఏర్పాటు చేయవచ్చని ఆయన తెలిపారు. రెండు పార్టీలు ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపాయని మెర్జ్ అన్నారు. సంకీర్ణ చర్చల సమయంలో వలస , ఆర్థిక విధానం ప్రధానం గా చర్చకు రావొచ్చని ఫ్రెడరిక్ మెర్జ్ సూచించారు.

NSD

**BIOASIA**

జీవశాస్త్రంలో సరికొత్త ఆలోచనలు , తాజా ఆవిష్కరణలకు సంబంధించిన ప్రముఖ ప్రపంచం సదస్సు బయో ఆసియా – 2025 ఈరోజు హైదరాబాద్‌లో ప్రారంభం అవుతుంది. ‘మార్పు సాధిద్దాం.. ఆరోగ్య సంరక్షణలో హద్దులు చెరిపేద్దాం’ ఇతివృత్తంతో ఈ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో AI ఆధారిత ఆరోగ్య సంరక్షణ , లైఫ్ సైన్సెస్‌లో ఆవిష్కరణలు, ఆరోగ్యం, ఔషధ రంగాల్లో పురోగతులపై ప్రధాన దృష్టి సారిస్తారు. బయో ఆసియా సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష గోయల్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆస్ట్రేలియాలోని క్వీన్స్ లాండ్ గవర్నర్ డాక్టర్ జీనెట్ యంగ్, తదితరులు పాల్గొంటారు.

**PN**

**VISHNU MP-I 25.02.2025**

**MORN. PREZ-THREE STATE VISIT**

President Droupadi Murmu will embark on a five-day visit to three states starting today. The President will travel to Bihar, Madhya Pradesh, and Gujarat during her visit, which will conclude on 1st of March. On the first day of her visit, the President will grace the centenary celebration of the Patna Medical College in Patna, Bihar. On the second day, the President will attend a Mass Wedding ceremony, organised by Bageshwar Jan Seva Samiti, at Gadha, Chhatarpur, Madhya Pradesh. On the same day, she will pay her tributes at the Statue of Unity and witness the Narmada Aarti at Kevadia, Gujarat. On 27th February, the President will visit the Ekta Skill Development Centre in Kevadia and attend the 44th convocation ceremony of the National Institute of Design in Ahmedabad. The following day, she will attend the 3rd convocation of the National Forensic Sciences University in Gandhinagar. On the same day, the President will visit the Smritivan Earthquake Memorial in Bhuj. On 1st of March, the President will visit Dholavira, a UNESCO World Heritage Site.

**<><><> CB/PALLAVI/0503 HRS**

**SANJIO EP-I 24.02.2025**

**PM-ASSAM**

Prime Minister Narendra Modi today said that the northeastern states will reach new heights of development through efforts of his government. Speaking at the Jhumoir Binandini programme in Guwahati, Assam this evening, he stated that there was a time when the development of Assam and the Northeast was neglected, and the region's culture was overlooked. He said that now the he himself has become the brand ambassador of the Northeast's culture.

The Prime Minister expressed confidence that the development of the tea industry and its workers will drive the overall growth of Assam and elevate the Northeast to new heights. He extended his advance thanks to all the participants for their upcoming performance and wished them well. Mr. Modi said the Assam government has opened more than 350 Ayushman Mandirs for the better health of tea garden workers. He acknowledged Assam's deep-rooted connection with tea and referenced his own past as a seller of the beverage. Speaking at the event, Assam Chief Minister Himanta Biswa Sarma said that today is a moment of great fortune for the state, as Prime Minister Narendra Modi has visited Assam for the first time after taking the oath as Prime Minister for the third time.

Mr. Modi also witnessed a grand Jhumoir dance performance, featuring nearly 8,000 dancers and drummers. The event, organised by the Assam government at the Indira Gandhi Athletic Stadium, marked 200 years of Assam's tea industry and celebrated the rich cultural heritage of the tea tribe community. External Affairs Minister S Jaishankar and heads of missions from around 60 countries also attended the 'Jhumoir Binandini' programme, showcasing the northeastern state's vibrant traditions to a global audience. Jhumoir is a folk dance of Assam Tea Tribe and Adivasi Communities that embodies the spirit of inclusivity, unity and cultural pride, and symbolises Assam's syncretic cultural melange. Earlier, the Prime Minister held a road in Guwahati. The Prime Minister was welcomed the Assam CM at the airport as he landed in Guwahati. Mr. Modi is two-day visit to the state and will inaugurate the Advantage Assam 2.0 tomorrow.

**<><><>PTI/TWITTER/GK/2029 HRS**

**ASSAM 2.0 INVESTMENT**

Prime Minister Narendra Modi will inaugurate the Advantage Assam 2.0 Investment and Infrastructure Summit in Guwahati at 10:30 this morning. The two-day summit includes an inaugural session, seven

ministerial sessions and 14 thematic sessions with a focus on industrial evolution, global trade partnerships and the vibrant MSME sector of Assam, featuring over 240 exhibitors. Assam Governor LP Acharya, External Affairs Minister S. Jaishankar, Chief Minister Himanta Biswa Sarma, Union Minister for Ports Shipping and WaterWays Sarbananda Sonowal, Union DoNER Minister, Jyotiraditya Scindia and Chief Ministers of neighbouring states, 61 diplomats, business delegations from several countries, industry experts will attend the session. Union Information and Broadcasting Minister Ashwini Vaishnaw will also attend the afternoon session of the Advantage Assam 2.0 Summit today.

**<><><>**

**VISHNU::DIVYA MP-I 25.02.2025**

**MP GIS - AMIT SHAH**

The two-day Global Investors Summit held in Madhya Pradesh's capital Bhopal will conclude today. Union Home and Cooperation Minister Amit Shah will be the chief guest of the closing ceremony. Our correspondent reports that Union Housing and Urban Affairs Minister Manohar Lal Khattar and Madhya Pradesh Chief Minister Dr. Mohan Yadav will also attend the summit.

**(V/C-SANJEEV SHARMA)**

***Union Minister Manohar Lal will discuss MP Integrated Township Policy, Re-densification and Madhya Pradesh Housing Redevelopment Policy. A large number of investment proposals were received on the first day of the summit. Intention-to-invest, MoUs and investment proposals more than 22 lakh 50 thousand crore Rs were received. This will create more than 13 lakh 43 thousand jobs.***

***At the same time, an MoU of 1 lakh crore Rs has also been signed between the Madhya Pradesh government and the National Highways Authority for the construction and development of around 4 thousand kilometers long road projects. During the two-day conference, Chief Minister Dr. Mohan Yadav is holding one-to-one meetings with leading industrialists and discussing the possibilities of industrial investment in the state. Sanjeev Sharma, Akashvani News, Bhopal.***

**<><><> Sanjeev Sharma/ Bhopal/Mail/0617 HRS.**

**SANJIO : PAWAN EP-I 24.02.2024**

**IIT MANDI - RAJNATH SINGH**

Defense Minister Rajnath Singh has called for new research in the defense sector using artificial intelligence (AI) technology. He was speaking at the 16th Foundation Day of IIT Mandi in Himachal Pradesh as the chief guest today. He emphasized the need for AI-driven advancements in defense to further strengthen the sector.

**(S/B- Rajnath Singh IN GNR MAIL)**

The Defense Minister stated that India is becoming self-reliant in defense manufacturing, with nearly 70 percent of defense equipment being produced domestically. He mentioned that in the year 2023-24, India exported defense materials worth 23,000 crore rupees, with a target to increase this to 50,000 crore rupees by 2029.

**(S/B- Rajnath Singh IN GNR MAIL)**

Rajnath Singh also stated that in the coming years, India will emerge as the world's third-largest economy.

**(S/B- Rajnath Singh IN GNR MAIL)**

The Defense Minister awarded meritorious students of IIT Mandi. Leader of the Opposition, Jairam Thakur, was also present on the occasion.

<><><>**RITESH KAPOOR/SHIMLA/MAIL/1752 HRS**

**24.02.2025**

**MANDAVIYA-ILO DG MEET**

Minister of Labour and Employment Dr. Mansukh Mandaviya today held a bilateral meeting with the Director General of the International Labour Organization (ILO) Gilbert F. Houngbo in New Delhi. During the discussion, Dr. Mandaviya highligted India's proactive role as a member of the Coordinating Group of the Global Coalition for Social Justice from the Asia-Pacific region. He expressed the country’s interest to champion the coalition’s key intervention, responsible business practices for sustainable and inclusive societies. He also emphasized the country’s dedication to

quality employment, skills development, and social protection as pillars of social justice, aligning with the government’s vision of Viksit Bharat by 2047.Dr. Mandaviya also highlighted that India’s National Career Service portal bridges the gap between job seekers and employers, with over 4 million registered employers and 44 million vacancies mobilised so far.

Meanwhile, Mr. Houngbo commended India’s progress in enhancing social protection coverage, noting the ILO’s World Social Protection Report (WSPR) 2024-26, which acknowledged the doubling of India’s social protection coverage from 24.4 percent to 48.8 percent in 2024. He appreciated India’s efforts in leveraging digital platforms such as the e-Shram and National Career Service portals to enhance employment opportunities and social security coverage, acknowledging them as significant steps towards inclusive economic growth.

The meeting took place on the side-lines of the two-day Regional Dialogue on Social Justice being held in the national capital. It provided a platform to strengthen the partnership between India and the ILO, with a focus on advancing social justice, decent work, and inclusive economic growth.

**<><>PALLAVI/2021 HRS**

**SKS NP-I 24/02/2025**

**EAM- UNHRC**

External Affairs Minister Dr S Jaishankar has said that India has always played an active role in the global promotion and protection of human rights. Addressing the 58th Session of United Nations Human Rights Council , UNHRC in Geneva virtually, Dr Jaishankar said that India's approach has been centred on building capacity and strengthening human resources and infrastructure in alignment with the priorities of its partners. He emphasised that India is firm and uncompromising in combating terrorism. He said, India will always advocate zero tolerance for terrorism and call out any effort to normalise it. Dr Jaishankar added that multilateralism is more essential than ever but not in its current form. He said, there is a clear and urgent need for multilateral system that reflects contemporary global realities.

**( Byte- Dr S Jaishankar)**

In his remarks, Dr Jaishankar said that India has made remarkable

strides in economic growth lifting millons out of poverty while ensuring that inclusion remains the cornerstone of progress.

<><><>

**MAHA KUMBH**

The historic Maha Kumbh in Prayagraj will officially conclude tomorrow, on the occasion of Mahashivratri. The administration has made elaborate arrangements to make this occasion both divine and spectacular. Various steps are being taken for the security and convenience of the devotees. Prayagraj District Magistrate Ravindra Kumar Mandad (रवींद्र कुमार मांदड़) said that priority is being given to safety and convenience of the devotees. Cleanliness is being regularly monitored in the bathing ghats and temple premises. Furthermore, police, Home Guards, NDRF and administrative teams will be on alert so that crowd management can be done smoothly.

**GAURAV EP-II 24.02.2025**

**GERMANY-NEW GOVERNMENT**

The conservative Christian Democrats have won Germany's national election, putting them on track to lead the next coalition government, according to provisional results. The outcome means the party's leader, Friedrich Merz, will likely be Germany's next chancellor. Local media reported that Friedrich Merz was met with resounding applause as he made televised remarks regarding Christian Democratic Union, CDU's election victory. He confirmed the assumption that his bloc will seek to build a coalition with the Social Democrats, narrowly forming a majority government. Mr. Merz said that the two parties had already held preliminary talks. He said, immigration and economic policy will be the main topics for discussion during the coalition negotiations.

**<><><>NET/GK/2049 HRS.**